# చింతా నాస్తి కేలా...

తల్లావఝ్ఝల సుందరం

కాటుక చీకటి చెరిగి — కార్పొరేషన్ దీపాలు ఆవులించి వొళ్ళు విరుచుకుంటున్న పుడు మధ్యతరగతి కుంపట్లో ఎగిసిన నిప్పురవ్వలా శవంతుల మధ్య ముక్కలయే సూర్యుడు.

అప్పుడే నగరం నడిబొడ్డుమీద షాపుల తలుపులు తెరుచుకున్నాయి. షేరు కుర్రాళ్ళు మహా హడావిడి పడిపోతున్నారు. స్కూలు పిల్లలు, ఫ్యాక్టరీల జనం ఆర్తీ తిట్టుకోవడంలో నిమగ్నులయిపోయారు. గంటల గణగణలు, ఆటోల అరుపులతో నగరం రాత్రి నిద్రలో తొలిగిపోయిన పైటను సర్దుకుంది.

ఫుట్‌పాత్ వ్యాపారులు పెట్టెలు సర్ది, సరుకులు పేర్చి శేతగాళ్ళ కోసం నిరీక్షణ ప్రారంభమైంది

ఫుట్‌పాత్ మీద తిరగబడ్డ ఇంగ్లీషు అక్షరంలా అతనలా నిద్రపోతూ వుండడం ఎవ్వరికీ అభ్యంతరం లేదు — సుఖమెరుగని ఆ నిర్జీవ కటికనేల ఫోమ్ బెడ్డులావుంది.. దాని మీద వలిగిన మల్లేష్ అతగాడి చుట్టూ గాలికి కొట్టుకొచ్చిన ఆకులు, చెత్తా....ఎప్పుడో నీరసంగా ఎగిసిపడే డొక్కలు — ఆకలిగా చూపే కళ్ళు సగం తెరచి ఏమాత్రం చలనం లేకుండ వుండడం చూస్తే ఇట్టే చెప్పెయ్యొచ్చు అతగాడు ఢోకా లేకుండ చాల్చి తన్నేశాడు.

ఆ మాట చెప్పడానికి డాక్టరవనఖర్లేదు — ఎవరేనా సులువుగా చెప్పడానికి చాలా నిదర్శనాలు వున్నాయి. ఎండ మొహం మీదకి వస్తున్నా అడుక్కోకుండా వున్నాడంటే..!

ఆ వార్త విని గుండె బాదుకుంటూ ఏడవడానికి పెళ్ళాం లేదు—

కొడుకుల్లో ఇలో ఖర్చుని విసుక్కోడానికి పిల్లల్లు లేరు.

'నిజానికి కలెక్టరు కావల్సినోడు' — అని కడివెడు కన్నీళ్ళు కారుస్తూ దిగులు పడ్డానికి తల్లి దండ్రులు లేరు—

అతగాడికి కడుపాకలి తప్ప మనసాకలి లేక పోవడంతో చూసిపోడానికి వుంచుకున్న ఆడాళ్ళు లేరు!

సరిగ్గా ఇలానే చావాలని ఏ దేవుడూ చెప్ప లేదు! కాని అతగాడు అలానే చావాలని ఓ శాస్త్రం వుంది. — వాళ్ళ వంశవృక్షం తిరగేస్తే తెలుస్తుంది ఫుట్‌పాత్ వాళ్ళ చావులకు సరైన రాస్తా!—అని.

ఈ వార్త విన్న మిగతా బృందం ఎగిరి గెంతేసేరు - వాళ్ళ ఆనందానికి హద్దులేదు.

మనిషి చస్తే ఆనందించే జాతి వాళ్ళది- శవాలే వాళ్ళ ఖజానాలు ?

చింపిరి జుట్టు చిరుగు చొక్కాలు - తోలు కట్టుకున్న అస్థిపంజరాలు - ఏ వయసులోనూ మరో కోరికను కలిగించని ఒకళ్ళిద్దరు ఆడవాళ్ళు, మంచి మార్కెట్టున్న ఆడదాని దగ్గర బ్రోకరవుదామన్న ఒక్క కోరిక అతని పదిహేను సంవత్సరాల కుర్రాడు గాలికి కొట్టుకుపోతున్న ఆరిన బీడీల్లా మహా ఇదై .... ఏదో అయి కార్యోన్ముఖులయ్యేరు.

శవం చుట్టూ శుభ్రం చేసేరు.

అరటి పండులో అగరొత్తులు గుచ్చేరు.

తల దగ్గర సెటిల్ అయినాడు, చిన్నగా ఆలాపన ఆరంభించేడు — మిగతావాళ్ళు క్లయి మాక్సు నిచ్చేరు.

అంతే....! మూకుమ్మడి సంగీత కచేరీలా ఏడుపులు జనాకర్షంగా మొదలయ్యేయి.

"దొరా! గరిబోడు... దిక్కులేని సావు సచ్చిండు.... పైసలియ్యండి దొరా!.... దొరా!" "దొచు మీ బాన్చలం.... అడ్డి బొందల సట్టాల.... పైసలియ్యండి దొరా !!"

వాళ్ళ కళ్ళవెంట కన్నీళ్లు కడవలకొద్దీ కారుతున్నాయి. అంత సహజంగా ఏడవడం గొప్ప ఆర్టే!

రోడ్డుమీద జనాన్ని మొహమాట పెట్టేసి - అడ్డుపడి ఏడ్చేసి చిల్లర రాల్చేసుకుంటున్నారు. మిగతా ముగ్గురూ! .... శవంమీద అడపా దడపా రాల్తున్న చిల్లర చూసి వెర్రి ఆనందంలో మరింత వుత్సాహంతో ఏడుస్తున్నారు.

వాళ్ళను చూస్తే హృదయం ద్రవించక, చెయ్యి జేబుల్లోకి దూరక మానదు. అంత గుండెకోతలోనూ కర్తవ్యం మర్చిపోనివాళ్ళను చూస్తే అభినందించక మానదు.

వాళ్ళందరూ ఏడవడం వృత్తిగా పెట్టుకొన్నవాళ్లు—అడుక్కున్నా కడుపునిండదని తెల్సుకొని దిక్కులేని చావులకోసం అర్జంటుగా వెతకడం — శవాన్ని అడ్డుపెట్టుకుని చిల్లర దండుకొని సమానంగా పంచుకుని పొట్ట గడుపుకోవడం వాళ్ళ వృత్తి. చాలా కాలంగా వాళ్ళ వృత్తికి పోటీ లేదు — వాళ్ళంత వాళ్లుగా ఎవ్వరికీ వ్యాపార రహస్యం రివీల్ చెయ్యలేదు — మనుషులే గద్దాలు పెంచుకుని దేవుళ్లుగా చెలామణి అవుతున్న పవిత్ర భారత దేశంలో అనాధ ప్రేతకు ఆ పాటి చిల్లర రాల్చేవాళ్ళు వుండడంచేత వాళ్ళ వృత్తి బాగానే సాగుతోంది.

కానీ కొద్దికాలంగా ఇదే పక్కలో మరో కంపెనీ ప్రారంభం కావడంతో తల్లడిల్లిపోయేరు. శవాల విషయాల్లో పలుమార్లు తగాదాలుపడి కొట్టుకోవడంతో ముష్టి పెద్దలందరూ సభ ఏర్పాటుచేసి వూర్ని నాలుగు భాగాలుగా పంచుకున్నారు. ఒకళ్ళ స్థావరం శవాన్ని మరో స్థావరంవాళ్ళు ముట్టకూడదని 'జంటిల్మెన్స్ అగ్రిమెంటు' కుదుర్చుకున్నారు.

పోతూ పోతూ మిత్రుడు ఓ పూట 'పుర్సత్తుగా' ఫుడ్ పెట్టించడం కాకుండా తమ అడ్డలోనే కన్ను మూసినందుకు మరింత ఆనందం కల్గించడంతో హుషారుగా ఏడుస్తున్నారు.

ఏడవడానికి - అరవడానికి ఓపిక కోసం షిఫ్ట్‌సిస్టంలోపోయి టీ నీళ్లు తాగిస్తున్నారు, "ఏమ్రా మల్లేష్ హుషారున్నావ్ ఎన్ని పైసలు జమయినాయిరా ?"—

అంత ఏడుపులోనూ మల్లేష్‌కి గుండాగినంత పనయ్యింది. గటుక్కున అందరూ చెల్లాచెదరుగా పడున్న నాణేలకేసి చూసేరు.

అడిగినవాడు యమధర్మరాజు కాదు—

శవాన్ని పీక్కుతిండానికి వచ్చినవాడు కాదు-


"దొరా! నీ కాల్మొక్తా! జరంత టయం ఇయ్యి దొర! నీ పైసలు నీ కిస్తా! కొడుకులు గింత దిల్ పెట్టి ఏడ్సినా పైసలు ఇయ్యటం లే!.... మీరు యాదుండర దొర చీకటి పడ్డాక తీస్క పోదొర!?"

"కితంసారి గూడ గిట్లనే పరేషాన్ చేసినవ్! మల్లోసారి జేస్తివా.... నీ తల్లి పీనిగను దవాఖానాకు తోలిస్తా! సమజయ్యిందా?!.... ఇగపో.... సూడు అందాక బీడీలకైతే పైసలీయ్...."

ఇబ్బందిగా నాలుగుపావలాబిళ్ళలు చేతిలో వుంచేడు మల్లేష్.

ఎర్రటోపీ సైకిలెక్కింది.

ఈ వ్యాపారానికి బద్ధశత్రువులు పోలీసులు రోడ్డుమీద చీల్చి తన్నేసిన దిక్కూమొక్కూ లేని శవాన్ని పోలీసువారు గవర్నమెంటు ఆస్పత్రికి పోస్టుమార్టంకి తీసికెళ్తారు. ఆనక శవాల్ని దహనం చేసే కంట్రాక్టర్లకి అప్పగిస్తారు. అడిగిన ప్రకారం వచ్చిన వసూళ్ళలో ఇవ్వకపోతే శవాన్ని వెంటనే తీసుకపోతారు లేకుంటే బాధ్యతగల పౌరుడు పాపం రిపోర్టు ఇచ్చినా సాయంత్రందాక అక్కడే వదిలేస్తారు.



ప్రొద్దుటే దాపురించిన శనిగాన్ని చూసి కడుపుమండి కసిగా గట్టిగా గొల్లుమన్నారు.

అవేం పట్టని ఎర్రటోపి తాపీగా వెళ్ళిపోయింది.

తీక్షణంగా వున్న ఎండలో చుట్టూరా మెరుస్తున్న నాణేల మధ్య మెడలో బక్క చిక్కిన పూలహారంతో అతగాడు గుర్తింపు లేని దేశభక్తుని శవంలా హుందాగా వున్నాడు.

తనవాళ్ళకు మంచి తరిఫీదు నిచ్చేనన్న ఆనందం- జనసమర్దమైన చోట పోయానన్న తృప్తి శవానికున్నాయి. అలా శవం ఆనంద భరితమౌతుండగా....

ఎండ మరింత మండింది....

o o o o

ఫ్యాక్టరీ సైరన్ కేకలకి పడమరకి సూర్యుడు పారిపోయాడు.

బార్లు ముగ్గులేసి దండలు పట్టుకొని వున్నాయి.

చెదరిపోయిన చీమల పుట్టలా బస్సుల్లోంచి కుప్పలుగా జనం రాల్తున్నారు.

బెదరిపోయిన బర్రెల మందలా పరిగెడుతున్న బస్సులు— ఇరుకు గదుల్లో విసిగిపోయిన జంటల రోడ్ల మీద కిసకిసలు - సినిమాలకోసం పరుగులు పెడ్తున్న వాళ్ళు - ఎవరూ శవాన్ని పట్టించుకోవటం లేదు.

ఆర్టు సినిమాలో పేద శవంలా చాలా నిరాడంబరంగా వుంది శవం - అంత క్రితం వెండి ముచ్చల్లా వున్న చిల్లర నాణేలు ఇపుడు లేవు.

టెలిగ్రాములుఇచ్చేసి బంధువుల రాకకోసం ఎదురు చూస్తున్న వాళ్ళల్లా - శవాన్ని దహనం చేసేసి అలసటగా నడుం వాల్చిన వాళ్ళల్లా- పేషెంటు బెడ్ పైలో వుంటే బయట కాపలా కాస్తున్న వాళ్ళల్లా ప్రొద్దుటినుంచి శవం దగ్గర అలసిపోయిన అందరూ విశ్రాంతిగా ర్కులో రెస్టు తీసుకుంటున్నారు.

"అన్నా మొత్తం సాత్ రూపాయలొచ్చియ్...." లెక్కపూర్తి చేసిన యాదగిరి కులాగా బీడీ వెలిగిస్తూ విశ్రాంతి తీసుకుంటున్న గతావాళ్ళకు చెప్పేడు.

"ఇసాబు కరెక్టున్నాదిర!" అనుమానంగా అన్నాడు మల్లేష్.

"గామాత్రం బరోస లేదా?!"- అబద్ధం చెప్పని హరిశ్చంద్రుడిలా అన్నాడు"

"లేరాభయ్.... జర మజాక్ జేసినా...." మామగారిమీద జోకు వేసిన అల్లుడిలా అన్నాడు

"పైసలు పంచుకోండ్రి.... కట్ మల్‌గాని

పైసలు అలగుంచండ్రి.... కిసన్ అజ్ఞ ారీ చేసేశు.

సత్తెన్నకు ఎవరి మాటలు వినిపించ ుం లేదు. తీక్షణంగా పుట్ పాత్ కేసి చూస్తున్నాడు

పదిహేడేళ్ళ సత్తెన్నకి పదవి దొ తే మంత్రవుదామనిలేదు- కనీసం డాక్టరవ్వ లేక పోయానన్న దిగుల్లేదు- కార్లల్లో కని ంచే చేతుల్లేని. జాకెట్టు వేసుకున్న ఆడద నికి మొగుణ్ణి కాలేదేం?! అన్న బెంగలేదు.

అందరిలా అతగాడికి కోరికలు పెద్దగా వు. కొందరిలా ఆకలై నప్పుడు పట్టెడన్నం క పు నిండా తింటామన్న గొప్ప ఆశ మాత్రం వుం .

అతగాడి కన్నీళ్ళు వెచ్చగా వుంశవ్. . శవాల్ని తీసికెళ్ళే పోలీసువేను వచ్చి ఆగింది

మల్లేష్ వాళ్ళకు చెల్లించాల్సిన వాటా పట్టుకొని వెళ్ళేడు. పొద్దుటొచ్చిన కానిస్టే బుల్తో కాసిని కబుర్లు చెప్పి చేతితో చిల్ల రుంచేశు.

ఏ బాధా తెలీని శవం విసురుగా వేనులో పడ్డాడు.- జానెడు పొట్టలో వువ్వెత్తున లేచే ఆకలిలా- నలభై ఐదేళ్ళ జీవితంలో తీరని కోరికలా అసహ్యంగా .... ఆ వేన్లో....

వేన్ కదలి వెళ్ళిపోయింది.

సత్తెన్న అప్రయత్నంగా నాలుగడుగులు వేసేశు.

ట్రాఫిక్కులో కనుమరుగయ్యింది పోలీసు వ్యాను.

"సత్తెన్న! గట్ల సూస్తున్న వేమ్రా ?! గింద పైసలు తీస్కో.... ఇసాబ్ సూశు"- మలేష్ సత్తెన్న చేతిలో పైసలుంచేశు.

సత్తెన్న మాట్లాడలేదు,

"అంత దిగులైత వేందే! నీకు రెండ్రూపా యిల్ ఎక్కువిచ్చినం!" ముందయితే ఇసాబ్ చూడు.

అక్కడున్న ఎవరికీ బాధలు లేవు. అను రాగం ఆప్యాయతలకు అర్థం తెలీదు. ఇన్నా ళ్ళు తమతో వున్న స్నేహితులు- ఆకల్ని సమా నంగా పంచుకున్నవాశు- ఈ బిజినెస్‌కి ఫౌం డర్ మెంబరు శాశ్వతంగా దూరం అయ్యే డన్న బెంగలేదు.- అందుకే వాటాలు అందు కోగానే అందరూ గాల్లో తేల్తూ పార్కులోంచి బయటపడ్డారు.

సత్తెన్న లెక్క పూర్తి చేసాడు

"ఆకలేసేవోడికి పరేషాన్ ఏంది?! మన జిందగీయే గంత....?" అని ఓదార్చి వెళ్ళిపో యాశు మల్లేష్"

జీవితంలో అందరికన్న మొట్ట మొదటి సారి పైస లెక్కువ రావటంతో నీరసంగా పెదాలమీద నవ్వు వులుముకుపోయింది.

"నువ్వు బతికుండగా గిన్ని పైసలు రాలె! నువ్వు సచ్చి రెండ్రూపాల్ ఎక్కువిప్పించి నావ్.... నీకొడుకుగా పుట్టినందుకు నాకు దొరికిన అదృష్టం ఇదే!"- అని మనసులో అను కోకుండా వుండలేక పోయాడు సత్తెన్న.

కనుకొనల్లో నిలచిన కన్నీటి బొట్టు ఎటు జారాలో తెలీక దిక్కులు చూసింది. వెచ్చటి కన్నీటిబొట్టు స్పర్శకి చలించేశు. సత్తెన్న... చేతిలో డబ్బుమాత్రం ఆనందగా అడుగేయ సాగింది.

సినిమాహాలు గోడమీద నుల్చున్న అమి తాబ్ బచ్చన్ కట్ అవుట్ సత్తెన్నని బలవం తంగా ఆపింది.

యాంత్రికంగా క్యూలోకి జొరబడ్డాడు సత్తెన్న.

